**Event:** International Conference on "Recent advances in Computer Science and Engineering"
**Dates:** 30-03-2019 to 31-03-2019
**Organized by:** Computer Science and Engineering



**Inauguration of Proceedings copy**




**Felicitation for the Chief Guest Sk. Mastan vali, Director, Caddy Code Solutions Pvt. Ltd**



Certificate Distribution to the participant



Presented a paper by Deligate

**Paper clips**

ఈనాడు
epaper.eenadu.net

# సాంకేతిక సదస్సులతో విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీత

**తాడికొండ,న్యూస్‌టుడే:** సాంకేతిక సదస్సులతో విద్యార్థుల నైపుణ్యం మెరుగుపడుతుందని క్యాడీకోడ్ సొల్యూషన్స్ కంపెనీ డైరెక్టర్ షేక్.మస్తాన్‌వలి అన్నారు. లాం చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రీసెంట్ అడ్వాన్స్డ్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అంశంపై జరిగే రెండు రోజుల సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రాక్టికల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలోని పాఠ్యాంశాలతోపాటు సాంకేతిక సదస్సులు, శిక్షణ తరగతులపై దృష్టిసారించాలన్నారు. కళాశాల ఛైర్మన్ వైవీ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికితీసేందుకు ఇటువంటి సాంకేతిక సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన నూతన టెక్నాలజీ సీడీని ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయంతో పనిచేస్తే సాంకేతిక రంగంలో నూతన ఒరవడులు సృష్టించవచ్చునని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సదస్సులో వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




నూతన టెక్నాలజీ సీడీని ఆవిష్కరిస్తున్న కళాశాల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, కంపెనీ డైరెక్టర్ షేక్.మస్తాన్‌వలి

Date : 31/03/2019 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY, THADIKONDA ) PageNo : Page 01

# కంప్యూటర్ రంగంలో నూతన మార్పులను తెలుసుకోవాలి




సీడీలను ఆవిష్కరిస్తున్న చలపతి కళాశాలల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, షేక్ మస్తాన్ వలీ

లాం(తాడికొండ)మార్చి 30: కంప్యూటర్ రంగంలో నూతన మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులు తెలుసుకోవాలని క్యాడీకోడ్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. శనివారం లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో రీసెంట్ అడ్వాన్స్డ్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అను అంశంపై అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక రంగంలో జరిగే మార్పులు, ప్రాజెక్టు రూప కల్పనలో భాగస్వామ్యం కావాలన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు వ్యవస్థాపకులుగా రాణించాలన్నారు. కళాశాల ఛైర్మన్ వై.వీ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాలను, ప్రతిభను పరిజ్ఞానాన్ని వెలికితీసేందుకే సాంకేతిక సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. సదస్సుకు సంబంధించి నూతన టెక్నాలజీ సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కే.కిరణ్‌కుమార్, అధ్యాపకులు, [illegible]